**పత్రికా ప్రకటన** | **నల్లగొండ, 24.06.2026**

**తెలంగాణ ప్రభుత్వం**

**మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

**నోట్ ఫైల్ నెం. 725/A/2026 తేదీ: 19.06.2026**

## నల్లగొండ జిల్లాలో అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నల్లగొండ జిల్లా పరిధిలోని (9) ఐసీడీఎస్ ప్రాజెక్టులు అనుముల, చింతపల్లి, దామరచర్ల, దేవరకొండ, కొండమల్లే పల్లి, మిర్యాలగూడ (U), మునుగోడు, నకిరేకల్ మరియు నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ (AWT) మరియు అంగన్వాడీ హెల్పర్ (AWH) పోస్టులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొదటి విడతలో భర్తీ చేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించనైనది.

అభ్యర్థులు పూర్తి వివరాల కోసం wdcw.tg.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ముఖ్యమైన తేదీలు • దరఖాస్తుల ప్రారంభ తేదీ: 27.06.2026. •దరఖాస్తుల చివరి తేదీ: 10.07.2026 సాయంత్రం 5.00 గంటల వరకు. **ముఖ్య నిబంధనలు మరియు అర్హతలు. విద్యార్హత** •అంగన్వాడీ టీచర్ పోస్టులకు అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. •గిరిజన ప్రాంతాలలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఇంటర్మీడియట్ అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో, ఎస్ఎస్సీ ) 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులను పరిగణలోనికి తీసుకుంటారు. **వయస్సు** •అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. **స్థానికత** 1. అభ్యర్థి సంబంధిత అంగన్వాడీ కేంద్ర పరిధికి/ వార్డ్ (అర్బన్ ఏరియాలలో) గ్రామపంచాయతీకి (రూరల్) చెందిన స్థానికురాలు అయి ఉండాలి.

**ఎంపిక విధానం.** 1. అంగన్వాడీ టీచర్ మరియు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు, అభ్యర్థి తప్పనిసరిగా స్థానిక మహిళ అయి ఉండాలి. పట్టణ ప్రాంతాలలో అయితే ఆ వార్డు నివాసి అయి ఉండాలి. గ్రామీణ ప్రాంతాలలో అయితే అంగన్వాడీ కేంద్రం పరిధిలో నివాసి అయి ఉండాలి. 2. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎస్టీ వర్గానికి కేటాయించిన అంగన్వాడీ టీచర్ మరియు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు, అదే కుగ్రామం/ఆవాసం నుండి వచ్చిన ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు. 3. ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద ఎస్సీ వర్గానికి కేటాయించిన అంగన్వాడీ టీచర్ మరియు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు, అదే గ్రామ పంచాయతీలోని ఆవాసం నుండి వచ్చిన ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.

అభ్యర్థుల ఎంపిక క్రింది ప్రమాణాల ఆధారంగా జరుగుతుంది: • ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ - 70 మార్కులు. •ప్రత్యేక కేటగిరీలు: •వితంతువులు - 10 మార్కులు. •అనాథలు - 5 మార్కులు. • దివ్యాంగులు - 5 మార్కులు. •జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ - 10 మార్కులు. దరఖాస్తు wdcw.tg.nic.in వెబ్‌సైట్ నందు మాత్రమే చేయవలెను.

ఈ నోటిఫికేషన్ను పూర్తిగా రద్దు చేయుటకు లేదా అవసరమైన మార్పులు చేయుటకు జిల్లా కలెక్టర్/ఛైర్మన్, నల్లగొండ వారికి పూర్తి అధికారాలు కలవు. సిడిపిఓ/DWO/ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకొనబడవు.

సం/- **District Welfare Officer, Women, Child Disabled & Senior Citizens Department, Nalgonda.**

సం/- **జిల్లా కలెక్టర్/ఛైర్మన్**
**జిల్లా అంగన్వాడీ ఎంపిక కమిటీ, నల్లగొండ జిల్లా.**

DIPR R.O.No.4945-PP/CL/ADVT/2026-27 Dt.25-06-2026